# గొల్లపూడి మారుతిరావు సాహిత్యం

# కదంబం



కథానికలు
రేడియో హాస్య ప్రసంగాలు
వ్యాసాలు
ఇంకా... ఇంకా...

యాత్రాసాహిత్యం
అయిదు నాటకాలు
గొల్లపూడి పేజీ
కులాసా కబుర్లు
ముందుమాటలు
ఇంకా... ఇంకా...

# కొండమీద గుండుసూది

(మరికొన్ని కథలు - అవీ, ఇవీ)

## కదంబం-1



# కొండమీద గుండుసూది

ప్రచురణ :
ప్రతులు : 1000

అన్ని హక్కులు గ్రంథకర్తవి

ప్రతులకు :

**శైలి పబ్లికేషన్స్**
డోర్ నెం. 3-4-149/బి/6
సెకెండ్ ఫ్లోర్
కల్లప్ప మార్కెట్, టుబాకో బజార్
సికింద్రాబాద్ - 500 003
సెల్ : 98850 45360

**శైలి పబ్లికేషన్స్**
స్టాల్ నెం. 89, ఫ్లాట్‌ఫారమ్ నెం. 60
యమ్.జి.బి.ఎస్.ఎన్. బస్టాండ్
హైదరాబాద్
సెల్ : 99664 42038

రచయిత :
8/6, శారదాంబాళ్ స్ట్రీట్,
గోకులం కాలనీ, టి.నగర్, చెన్నై - 600 017
ఫోన్ : 044-2834 1215
email : gmrsivani@gmail.com

మూల్యం : రూ. 450/-
$
For online purchases and eBook: www.kinige.com

డి.టి.పి. & కవర్‌పేజి డిజైన్ :
**అనుశ్రీ గ్రాఫిక్స్**
48-7-7ఎ, రామా టాకీస్,
శ్రీనగర్, విశాఖపట్నం.
ఫోన్ : 0891-6531775, 92466 75791
email : anusreegraphics@gmail.com

# ముందుమాట

తమిళనాడులో పాల్ఘాట్ ప్రాంతంలో ఓ వంటకం ఉంది. ఇంట్లో కాయగూరలు ఇంటిల్లపాదికీ సరిపోయేటన్నీ లేనప్పుడు, ఏ కొద్దిగానే మిగిలినప్పుడు ఓ వింత వంటకాన్ని చేస్తారు. ఈ కాయగూరలన్నీ కలిపి - అంటే బంగాళాదుంప, కాలీఫ్లవర్, కారట్, దొండకాయ, చేమ, చిక్కుడుకాయ, బీరకాయ, మునగకాయ, బఠాణీ - మీ ఇష్టం - అన్నీ కలిపాక - కేరళ పొలిమేరల్లో ఉన్నారు కనుక అటు మళయాళీ రుచి తగిలేలాగ కొబ్బరినూనెతో తాళింపు పెడతారు. దీని పేరు అవియల్. తెలుగులో ‘‘అవీ-యివీ’’ అనుకోవచ్చు. క్రమంగా ఈ వంటకం రుచి తమిళనాడు అంతా పాకింది.

దీని గురించి ఇంత వివరంగా చెప్పడానికి కారణం - ఈ పుస్తకం తెలుగు సాహిత్యంలో ‘‘అవియళ్’’ అని తెలియజెప్పడానికి తెలుగులో కదంబం, కలగూరగంప - అనవచ్చు గాని - కాస్త రుచి, తాళింపు మేళవించాలని ఇలా తాపత్రయపడ్డాను.

గత 50 సంవత్సరాలలో వేర్వేరు ప్రక్రియలకు సంబంధించిన రచనల సమాహారం - ఈ కదంబం. అంతకుముందు - తేలికగా ఆరు సంవత్సరాల రచనల్ని ఇందులో చేర్చకుండా మినహాయించాను. అప్పట్లో ‘‘రేనాడు’’లో ప్రచురితమైన కథలూ, టాల్‌స్టాయ్, టాగూర్, జూల్స్‌వెర్న్ నవల, చిత్రగుప్తలో కార్డు కథలూ, స్వతంత్రలో వ్యాసాలు. ‘‘విభిన్న దృక్పథాల్లో వింత వ్యక్తులు’’ అనే చిత్రగుప్తలో వచ్చిన చిన్న సీరియల్ నవల, ఇంద్రధనుస్సు, అనురాగాలూ - అంతఃకరణలూ అనే రెండు తొలినాటి ఆంధ్రప్రభ సీరియల్స్. ఆంధ్రప్రభలో పనిచేసే రోజుల్లో రాసిన అనువాద వ్యాసాలు, కులాసా కబుర్లు - ఇవన్నీ ఇందులో చేర్చలేదు. కారణం - ప్రారంభదశలో రచయిత పురిటినొప్పులు అంత ఆసక్తిని కలిగించవని.

కాగా, ఒక ప్రక్రియగా - తరువాత దశాబ్దాలుగా కొనసాగించాను కనుక తొలినాటి రచన బీజాల్ని గుర్తుపట్టడానికి రెండు ‘‘కులాసా కబుర్లు’’ కాలమ్స్ చేర్చాను. అలాగే రేడియో ప్రసంగాలూ, వ్యాసాలూ, కవితలూ, ముందుమాటలూ, అభినందనలూ - ఇవన్నీ 50 సంవత్సరాలు పరుచుకున్నవి. ఇక పుస్తక సమీక్షలు దాదాపు అన్నీ అప్పటి ఆంధ్రప్రభ దినాలవి. ఆనాడు అవి పుస్తకాల మీద సమీక్షలు. ఈనాడు ఆయా రచయితలు కారణంగా ప్రసిద్ధాలు ఇటీవలి కాలంలో ‘‘ఇండియా టుడే’’లో రాసిన మూడు సమీక్షలు చేర్చాను. అలాగే నేను సంపాదకత్వం వహించిన ‘‘సురభి’’ పత్రికలో సమీక్ష చేసినవి.

ప్రచురణకర్తలు సంచాలక సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకొని - ఈ 'కదంబం'ను రెండుగా చీల్చారు. ఆ కారణంగా కథానికలు, రేడియో హాస్య ప్రసంగాలు, వ్యాసాలు, అభినందనలు, "కొండమీద గుండుసూది" అనే కథానిక పేరుతో వచ్చిన మొదటి సంపుటిగా తయారైంది. రెండో సంపుటిలో తీర్థయాత్ర (టాంజానియా ట్రావెలాగ్), అయిదు నాటకాలు, నా పుస్తక సమీక్షలు, గొల్లపూడి పేజీ, కులాసా కబుర్లు, నా సమీక్షలు, 'మూడుపువ్వులు' రేడియో నాటిక, ముందుమాటలు చేరాయి.

కదంబం పూర్తి స్వరూపాన్ని చూడాలనుకొన్న వారు - తిరువనంతపురంలో మూలవిరాట్టు పద్మనాభస్వామిని రెండు గుమ్మాలలో చూసినట్టు రెండు సంపుటాలలో చూడాలి. అయితే ఇందులో ఓ సౌకర్యం ఉంది.

వెనకటికి అబ్బూరి రామకృష్ణారావు గారు స్టేజి నాటకం కంటే రేడియో నాటకం గొప్పదన్నారు. ఎందుకంటే నచ్చకపోతే రేడియో వెంటనే ఆపేసుకోవచ్చు. ఆక్షేపణ లేదు.

మీరు ఒక సంపుటి చదివి "ఈ మాత్రం దానికి మరో సంపుటం కావాలా?" అని పెదవి విరుస్తే మీకు మరో సంపుటి ఖర్చు మిగులు. "అయ్యో! చదవకపోతే ఎలాగా?" అనుకుంటే ప్రచురణకర్తకు లాభం, నాకు మరో పాఠకుడిని దక్కించుకున్న తృప్తి.

ఈ ఏర్పాటు - పొరపాటు - వేర్పాటు ఇటు వ్యాపార కౌశలానికి, పాఠక అలసత్వానికి ఉభయతారకమైన పెట్టుబడి. సెట్టిగారివేపు మొగ్గుతారో, స్రష్ట గారి వేపు మొగ్గుతారో మీ ఇష్టం. చివరిగా ఒక్కమాట -

ఈ రెండు సంపుటాలూ ఓ రచయిత సాహితీ ప్రస్థానానికి విహంగ వీక్షణం. అన్ని ప్రక్రియల్నీ స్పృశిస్తూ, అన్ని తరహా పాఠకుల్నీ పలకరిస్తూ - నా సారస్వత కుటుంబాన్ని సువిశాలమూ, సుసంపన్నమూ అయింది. ఆ ప్రయాణాన్ని ఈ రచనలు స్థాళీపులాకన్యాయంగా విశదీకరిస్తాయి. ఇంత విశాలమైన 50 సంవత్సరాల పరిధిలో రచనల్ని ఒకచోట చదువుతున్నప్పుడు - తొలినాటి నుంచి ఈనాటి వరకూ ప్రతీ రచనలో పరిణతి కంటే పరిణామశీలాన్ని దృష్టిలో ఉంచుకుంటారని ఆశించడంలో తప్పులేదు.

ఈ పుస్తకాన్ని ఇంత అందంగా డి.టి.పి. చేసిన శ్రీమతి అనూరాధ (అనుశ్రీ గ్రాఫిక్స్ (నెట్‌విహార), విశాఖపట్నం), ముఖచిత్రాన్ని తీర్చిన శ్రీ ప్రభాకర్, నెట్‌విహార, విశాఖపట్నంకీ, దీని ప్రచురణకు పూనుకున్న శ్రీ శైలిగారికి నా ధన్యవాదాలు.

- గొల్లపూడి మారుతీరావు

# విషయసూచిక


| | పేజి |
|---|---|
| **కథానికలు** | **9** |
| కొండమీది గుండుసూది | 10 |
| కురింజి | 23 |
| కాలం కరిచిన కథ | 27 |
| సెక్సీ కథ | 36 |
| **రేడియో హాస్య ప్రసంగాలు** | **47** |
| శ్రీమతితో షూటింగ్‌కి | 48 |
| శ్రీమతితో బజారుకి | 53 |
| శ్రీమతితో సినిమాకి | 59 |
| ఇంటావిడకి తలనొప్పి వచ్చినరోజు | 63 |
| శ్రీమతి స్తోత్రావళి | 70 |
| అచ్చుతప్పుల హాస్యం | 75 |
| **వ్యాసాలు** | **81** |
| తెలుగు సినీకథ పరిణామ దశలు | 82 |
| రేడియో తాతయ్య | 94 |
| రేడియో నాటకం | 103 |
| గతమెంతో ఘనం - నేడేదీ ఆ వైభవం? | 114 |
| "మనిషి కవి" నుంచి "మనసు కవి" వరకు - ఆచార్య ఆత్రేయ | 123 |
| తెలుగులో చదువనేర్పిన రచయిత | 132 |
| విశ్వసాహిత్యంలో "కన్యాశుల్కం" - గుంటూరు శేషేంద్రశర్మ | 141 |
| సినీ రచన - నాడు, నేడు | 149 |
| అక్షరాంజలి - విశ్వనాథ సత్యనారాయణ 'ఆత్మకథ' | 157 |

నేనెందుకు వ్రాస్తున్నాను? 163
ఆధునిక నాటకం ఇలా ఎందుకుంది? ఎలా ఉండాలి? 168
తెలుగు సినీ సాహిత్యం - నాటకరంగ ప్రభావం 176
తాజ్‌మహల్ 192
దాశరథి దృక్పథం - ఒక సమాలోచన 199
సాహితీ నిలయం - 'విశాఖ' 208
సినిమాకి పనికి వచ్చే కథంటే ఏమిటి? 221
'ఆత్మకథ'ల కథ 226
నేటి నాటకం - చికిత్స 236
సినీ ప్రేక్షకులు 239
"గో టు హెల్" 245
'అరికాళ్ళ కింద మంటలు' - శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి 250
కనుమరుగవుతున్న తెలుగు సంపద 254
**అభినందనలు** **262**
నండూరి రామమోహనరావు 263
కందుకూరి రామభద్రరావు 266
రేడియో అక్కయ్య 270
జి. కృష్ణ 273
కిన్నెర ఉద్యమం 278
పీబీయస్ అనే జీనియస్ 281
యశస్వి ఎస్పీ 283
పత్రికారంగంలో "ప్రముఖాంధ్ర" ఓ ఒయాసిస్సు 286
రావూజీ నాటకోద్యమం 288
దుగ్గిరాల సోమేశ్వరరావు 290
వంగూరి చిట్టెన్‌రాజు 293

| | |
|---|---|
| జీడిగుంట రామచంద్రమూర్తి | 294 |
| రేవూరి కాంతయ్య | 295 |
| ద్వానా శాస్త్రి | 296 |
| నిర్మాత ఎస్.గోపాలరెడ్డి | 297 |
| యెనమండ్ర వేణుగోపాల శాస్త్రి | 301 |
| తనికెళ్ల భరణి | 303 |

# కథానికలు

# కొండమీద గుండుసూది

ఎర్రమ్మ సగం ఎండిన చీమ మిరపకాయ ఛాయలో ఉంటుంది. లేత మొక్కజొన్న కండెలాగ నాజూగ్గా పొడుగ్గా ఉంటుంది.

ఆ ఊరి పేరు నాగులకండ్రె. వాళ్ల నాన్న అప్పుడెప్పుడో బర్మా నుంచి వచ్చి అక్కడ స్థిరపడ్డాడు. చుట్టుపక్కల పొలాల్లో కూరలు కొనుగోలు చేసి నగరికి పోయి అమ్ముకు వస్తాడు.

ఎర్రయ్య కొడుకు పేరు చిన ఎర్రయ్య, తమ్ముడి పేరు తొర్రి ఎర్రయ్య (వాడి నోటికి చిన్న తొర్రి ఉంది), చెల్లెలు పేరు బర్మా ఎర్రమ్మ. ఆ ఇంట్లో అందరి పేర్లూ ఎర్రవే.

ఎర్రమ్మ పూర్తిపేరు ఎర్రసంగి. పద్దెనిమిదేళ్ల కిందట... చాకలి సంగమ్మ దీపాల పండుగ మర్నాడు చలవచేసిన బట్టల మూట నెత్తిన పెట్టుకు వెళ్తుండగా పొలం గట్టు మీద పాము కరిచింది. అంతే. సంగి అక్కడికక్కడే విరుచుకు పడి పోయింది. మొగుడు కంకయ్య పెళ్లాన్ని ఎత్తుకుని ఊళ్లోకి మోసుకొచ్చాడు.

ఊరంతా సంగమ్మ ఇంటి దగ్గర పోగయింది. పొద్దు తిరగకుండా పాడె కట్టారు. పాడె మీద పడుకోబెట్టగానే సంగమ్మ గట్టిగా నిట్టూర్చింది. ఊరంతా ఘొల్లుమంది.

సంగి చచ్చి బతికిందన్నారు. మొహమంతా బొట్లు పెట్టారు. దిష్టి తీసి హారతులిచ్చారు. పాడె కర్రలు విరిచి బుగ్గిచేసి అంతా నుదుటన బూడిదని బొట్టుగా పెట్టుకున్నారు.

మరో వారం రోజులకి సంగికి ఒళ్లు కాలేలాగ జ్వరం ముంచుకొచ్చేసింది. పాము విషం దాన్ని చంపలేదు కాని, పాము కరిచిందన్న ఆలోచన క్రమంగా సంగి ఉసురుపోసుకుంది. పదో రోజున చలితం వచ్చినట్లు ఒళ్లంతా బొబ్బర్లెక్కి తెల్లారేసరికి చచ్చిపోయింది.

ఈసారి రెండురోజులు శవాన్ని ఊళ్లో వుంచేశారు. పాడె కట్టలేదు. రెండు రోజులూ శవం చెక్కుచెదరకుండా ఉంది. ఆ తర్వాత ఊరి పెద్దలు తిడితే శవాన్ని తీసేశారు. అప్పటికి సంగి గ్రామదేవత అయిపోయింది.

సంగమ్మ వెళ్లిపోయిన మరుసటి నెలకే ఎర్రయ్య పెళ్లాం నీళ్ళు పోసుకుంది.

ఆవిధంగా కుటుంబంలో 'ఎర్ర'దనం, కొండ దేవత మీద భక్తీ జతపడి ఎర్రయ్య కూతురు ఎర్రసంగి అయింది.

ఊరికి దక్షిణం వేపున ఎరుకల వాగు పారుతుంది. వర్షాకాలంలో దూరాన కొండల నుంచి నీరు జారి వాగులో కలుస్తుంది. ఒక్క భాద్రపదమాసంలోనే వాగులోకి నీళ్లు వస్తాయి. సంవత్సరం పొడుగునా ఆ ఊరి అవసరాలకి ఆ వాగు నీళ్లే ఆధారం. ఊరు దాటిన పల్లంలో సంగమ్మ, కంకయ్య బట్టలు రేవు పెడతారు. సంగమ్మ దేవతని కొలిచేదెలాగ?

ఊరి పెద్దలు కలిసి ఆలోచించి సంగమ్మ రోజూ బట్టలుతికే వాగులోని నల్ల శానం రాయిని ఊరికి తూర్పున ఉన్న తంగేడు చెట్టు కిందకి తరలించారు. నలుగురి కల్మషాన్ని ఓ జీవితకాలం ఉతికి శుభ్రం చేసిన ఆ రాయి ప్రస్తుతం దేవత అయింది.

నిజానికి ఏ దేవతకయినా ఆ మాత్రం పుణ్యం చాలు. ఈ దేవత పేరు సంగి శానం. దానికి బొట్లు పెట్టారు. సంగి పాడె మీద నుంచి లేచిన రోజున తప్పనిసరిగా వేటని శానం ముందు బలి ఇస్తారు. సంగిపోయిన రాత్రి అక్కడ తోలుబొమ్మలాడిస్తారు. ఆ బండకి బొట్లు పెట్టి, వేపకొమ్మలూ, మోదుగు పువ్వులూ అలంకరించే పని రోసిబాబుది.

రోసిబాబుకి ఊరివాళ్లు ఏటా బట్టలు పెడతారు. రాయి దగ్గర వదిలిపోయే చిల్లరంతా రోసిబాబుదే. వాడు బ్రహ్మచారి. వాడి అవసరాలన్నీ ఊరే తీరుస్తుంది. కుర్రకారు అప్పుడప్పుడు కడుపునిండా సారా పోయిస్తారు.

ఎర్రమ్మకి సంగిశానం దగ్గరే చెవులు కుట్టించాడు ఎర్రయ్య. సమర్తకి శానం మీద రంగు మిల్లు గుడ్డ పరిపించి దానిచేత కట్టించాడు. ఊళ్లో ఏ కష్టమొచ్చినా సంగిశానానికి మొక్కులు పెడతారు. దీపాలు వెలిగిస్తారు. కోళ్లు తెగుతాయి. ఎరుపు, నలుపు పట్టుతాళ్లుతంగేడు కొమ్మలకి కట్టి ఓ రాత్రి ఉండనిచ్చి మర్నాడు మెడలో వేసుకుంటారు.

కడుపునొప్పి వచ్చినా, కామెర్లు వచ్చినా, అమ్మవారు పోసినా, కోరింత దగ్గు వచ్చినా, కడుపులో పిల్ల అడ్డం తిరిగినా పెద్ద దిక్కు సంగమ్మే. ప్రతీ మూడో

ఇంటిలో పుట్టిన బిడ్డకి పేరులో సంగి కలవాల్సిందే. వీరసంగి, సంగి రాముడు, బుల్లి సంగి, కులసంగి - ఇలాగ.

ఓసారి ఊళ్లో పెద్ద గొడవ జరిగింది. ఉన్నట్టుండి పై ఊరి కుర్రాడు ఊళ్లోకి వచ్చి సంగిశానం దగ్గర వేటని బలి ఇచ్చాడు. ఆ రోజు ఊళ్లో ఎవరూ నీచు ముట్టరు. అమ్మోరు దగ్గరికి రక్తం రానీయరు.

ఈ కుర్రాడు చేసిన పని ఊరంతా పాక్కిపోయింది. అంతా ఒక్కుమ్మడిగా అతని మీద విరుచుకుపడ్డారు. కుర్రాడు బొత్తిగా జ్ఞానం లేని వాడు కాడు. కండలు తిరిగిన వాడు. సంగిశానం రంగులో మిలమిలా మెరిసిపోతున్నాడు.

మొదట ఊళ్లో వాళ్ల కోపానికి కారణం అర్థం కాలేదు. అర్థమయ్యాక సర్దిచెప్పబోయాడు. ఎవరూ వినే స్థితిలో లేరు.

ఆకాశంలోకి కర్రలు లేచాయి. రెండు మూడు దెబ్బలు మీదపడ్డాయి. అందిన చేపాటి కర్ర తీసుకుని తిరగబడ్డాడు. ఒక దెబ్బకి చెవి చిట్లింది. మరో దెబ్బకి చొక్కా చిరిగి భుజం రాసుకుంది. అయినా అందరికీ బరిలో దిగిన వస్తాదులాగ సమాధానం చెప్పాడు.

అందరితో పాటే వింత చూస్తోంది ఎర్రమ్మ. కుర్రాడి చురుకుదనం, మెరుపులాగ గాలిలోకి ఎగరడం చూసి తెల్లబోయింది.

ఊళ్లోవాళ్లకి ఒక విషయం అర్థమైంది. ఈ కుర్రాడి దగ్గర తమ పప్పులు ఉడకవని. కర్ర తిప్పడంలో కొత్త మెలకువలు నేర్చిన వాడు, సాహసానికీ, ఎదురు దెబ్బలకీ భయపడనివాడు, అన్నిటికీ మించి రక్తం కార్చడానికీ, కారడానికీ భయపడనివాడు.

ఊరు వెనుకంజ వేశాక కుర్రాడు కర్ర పారేసి, అందరికీ నమస్కారం చేశాడు. తను తప్పు చేస్తే క్షమించమన్నాడు.

ఎదురు తిరిగిన సాహసం ఎక్కడ? తలవంచిన వినయం ఎక్కడ?

అతని పేరు సహదేవుడు. నాలుగు సంవత్సరాలు మూడో ఫారం చదివి పరీక్షలు వరసగా తప్పాడు. మిలటరీకి దరఖాస్తు పెట్టుకున్నాడు. గొప్ప దైవభక్తుడు.

సంగిశానం దగ్గర బలి ఇస్తే కోరికలు తీరతాయని ఎవరో చెప్పారు. అందుకు వచ్చాడు. ఆ మాట చెప్పి వేటని అక్కడే వదిలేసి అందరి మధ్య నుంచీ నడిచి వెళ్లిపోయాడు.

అందరూ అతని మాటలకు ఆశ్చర్యపడ్డారు. కొందరు అతని నిజాయితీని మెచ్చుకున్నారు. చాలామంది అప్పనంగా వచ్చిన వేటని పంచుకుని... వంటింట్లోకి తరలించి... కుర్రాడిని మనస్సులోనే క్షమించేశారు. ఆ ఊరిలో సహదేవుడు మనస్సులో నిలచిపోయిన జ్ఞాపకం ఒక్కటే. సగం ఎండిన చీమ మిరపకాయ - ఎర్రసంగి కళ్లు.

మరో రెండు నెలలకి సహదేవుడికి మిలటరీ నుంచి పిలుపు వచ్చింది. నౌఖరీకి వెళ్తూ ఊళ్లో అందరికీ బెల్లం మురియపు ఉండలు పంచాడు. అతని ఉద్దేశం తద్వారా ఊరుని మచ్చిక చేసుకోవడం కాదు. చీమ మిరపకాయ ఆచూకీ తెలుసుకోవడం. కాని ఆ రోజు అరటి గెల మోపు తీసుకుని తండ్రితో ఊళ్లోకి వెళ్లింది ఎర్రమ్మ.

అంత ఊరిలోనూ కనిపించని ఎర్రమ్మ... కేవలం కనిపించని కారణంగానే కొట్టొచ్చినట్టు కనిపించింది. తన మీద శ్రద్ధ చూపించని 'తిరుగుబాటు' ఆకర్షణీయంగా ఉంటుంది. అహంకారానికి అదొక దగ్గర తోవ. ఆ రోజు ఊరు దాటి వెళ్తూ... ఆ అమ్మాయి మీద ఆలోచనలు పెంచుకున్నాడు సహదేవుడు. దానికి ఆకర్షణ అనో, ప్రేమ అనో పెద్ద పేరు పెట్టి పిలవడం అన్యాయం.

సాయంకాలం పట్నం నుంచి వచ్చాక సహదేవుడు వచ్చి వెళ్లాడని తెలిసి ఎర్రమ్మ గిజగిజలాడిపోయింది. తను పట్నం వెళ్లినందుకు తనని తానే తిట్టుకుంది. తన తండ్రి వ్యాపారాన్ని తిట్టుకుంది. ఆమె బాధని సంసారపక్షంగా ఆమె కళ్లూ పంచుకున్నాయి. దీనికి ఆకర్షణ అని చిన్న పేరు పెట్టి పిలవడం న్యాయం.

సరిగ్గా సంవత్సరం తిరిగాక మిలటరీ యూనిఫారంతో ఎర్రపువ్వున్న ఆకుపచ్చ టోపీతో, చిన్న చేతి కర్రని తిప్పుకుంటూ, బూట్లు టకటకలాడించు కుంటూ ఊళ్లోకి ప్రవేశించాడు సహదేవుడు.

టోపీ మీద ఎర్రపువ్వు, చేతి కర్ర అతని హోదాది కాదు. అతను మామూలు సిపాయి. అయితే తన ఊళ్లో హంగుకి వాటిని ఎరువు తెచ్చుకున్నాడు.

అంత గొప్ప హోదా గల యువకుడిని ఊళ్లో వాళ్లెవరూ చూడలేదు. చిన్న మీసాలు మెలితిప్పి... చలి ప్రాంతాల్లో పనిచెయ్యడం వల్ల ఒంటి మీద నలుపు కాస్త విరిగి... కమిలిన ఎరుపుదేరి... మధ్య మధ్య సిగరెట్టు పొగ వదులుతూ... ఎక్కువగా ఊళ్లోవాళ్లకి అర్థం కాని ఇంగ్లీషు మాటల్ని దొర్లిస్తూ..

వీరాస్వామి వీధి అరుగు మీద సభ తీర్చాడు సహదేవుడు.

ఊళ్లో ఆడపిల్లలున్న తల్లిదండ్రులందరూ అతన్ని అల్లుడుగా చేసేసుకోవాలని ఉవ్విళ్ళూరిపోయారు. ఊళ్లో ప్రతీ ఆడపిల్లా బేషరతుగా అతన్ని ప్రేమించేసింది. కాని సహదేవుడు ఒక్క ఆడపిల్లనే ప్రేమించాడు. ఆ అమ్మాయి పేరు అతనికింకా తెలీదు.

ఊళ్లో పెద్దలకి దొరచుట్టలు పంచాడు. కాస్త పదును మీదున్న కుర్రాళ్లకి నాలుగు రమ్ము సీసాలిచ్చాడు. చిన్నపిల్లలకి రస్కులూ, కేకులూ పంచాడు. కాని ఒక్కటే ఎవరికీ ఇవ్వకుండా దాచాడు. చైనా సిల్కుతో.. రకరకాల బొమ్మల అద్దకాలతో ఉన్న ముఖమల్ రుమాలు. దూరంగా నిలబడి చోద్యం చూస్తున్న ఎర్రసంగిని చూసి దగ్గరికి నడిచి దాని చెయ్యి అందుకుని రుమాలుని చేతిలో ఉంచాడు. ఈ చొరవ ఊరుది కాదు.. మిలటరీది.

ఊరి ఆడపిల్లల గుండెలు ఆ దృశ్యానికి పగిలిపోయాయి. ఆడపిల్లల తల్లిదండ్రుల కళ్లల్లో ఎర్రసంగి అదృష్టానికి అసూయ కొట్టొచ్చినట్టు కనిపించింది. వయస్సు మళ్లిన పెద్దలు మాత్రం ఇంత గొప్పవాడు తమ ఊరల్లుడవుతున్నందుకు...

వారం తిరక్కుండా సహదేవుడు అన్నావదినలతో (తండ్రి లేడు. రోజు కూలీ చేస్తూ ఇసుక లారీ కిందపడి చచ్చిపోయాడు. అప్పుడే తల్లి పిచ్చిదయింది) ఊళ్లోకి వచ్చి ఎర్రమ్మని లగ్గం ఆడతానని ఎర్రన్నతో చెప్పించాడు. దానిమ్మ పళ్లూ, బత్తాయిలూ, ఎర్రతామర పువ్వులూ, ఓ ఆర్గండీ చీర, జాకెట్టూ, మిఠాయి పొట్లాం... ఇన్ని తెచ్చి అత్తమామల ముందుంచాడు సహదేవుడు.

ఆ రాత్రి ఊళ్లోనే ఉండి కుర్రకారందరికీ మందు పోయించాడు. నిజానికి ఆ రోజు నుంచి మరో పదిరోజుల వరకూ.. అంటే ఎర్రమ్మని లగ్గం ఆడే వరకూ... ఆ ఊళ్లో కుర్రకారెవరూ ఇళ్లల్లో భోజనాలు చెయ్యలేదు. ఊరికి పండగే పండగ.

లగ్గం అయ్యాక మోటారు సైకిలు ఎక్కడి నుంచో తెచ్చి ఎర్రసంగిని ఎక్కించుకొని తిరుపతి తీసుకెళ్లాడు. తలకోనకి వెళ్లారు.

తిరుపతిలో మధ్యాహ్నం ఆటా, సాయంకాలం ఆటా, రాత్రి ఆటా సినిమాలు వరసగా చూశారు. ఆ రాత్రి చంద్రగిరి రాధారీ బంగళాలో మొదటి రాత్రి జరుపుకున్నారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1555](http://kinige.com/kbook.php?id=1555)**

* * *

**Read other books by Gollapudi Maruthi Rao @**

**[http://kinige.com/kbrowse.php?via=author&name=Gollapudi+Maruthi+Rao&id=419](http://kinige.com/kbrowse.php?via=author&name=Gollapudi+Maruthi+Rao&id=419)**